ప్రాంతీయ జాబ్‌మేళాకు విశేష స్పందన

పాల్గొన్న 87 పారిశ్రామిక, వాణిజ్య, ఐటి, బ్యాంకింగ్ సంస్థలు

రెండేళ్లలో జిల్లా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వచ్చే రెండేళ్లలో జిల్లాలో యువతకు కనీసం పది నుంచి ఇరవై వేల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం 2026 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం వుందని, ఈ ప్రాజెక్టు ద్వారా సేవారంగంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దీనితోపాటు కొత్తవలస సమీపంలో త్వరలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో వస్తున్న జిందాల్ పారిశ్రామిక పార్కు ద్వారా కూడా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. యువత ఏదైనా ఉద్యోగంలో చేరినపుడు దానితోనే సరిపెట్టుకోకుండా ఆ ఉద్యోగంలో సంపాదించిన అనుభవంతో, సాధించిన నైపుణ్యంతో మరింత ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సితం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రాంతీయ జాబ్ మేళాను కలెక్టర్ బుధవారం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎం.డి. డా.వి.వినోద్ కుమార్‌తో కలసి ప్రారంభించారు. ఆరు జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున యీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోవున్న డా.రెడ్డీస్, అరబిందో ఫార్మా, హెటిరో వంటి 87 సంస్థలు ఇందులో పాల్గొంటున్నాయని చెప్పారు. యువత ఒకవేళ యీ జాబ్‌మేళాలో ఉద్యోగం సంపాదించినా లేకున్నా ఇదే చివరి అవకాశంగా భావించాల్సిన పనిలేదన్నారు. యువత ఏదైనా ఉద్యోగంలో చేరిన తర్వాత అందులో పరిస్థితులు నచ్చక ఆయా ఉద్యోగం నుంచి వేరొక ఉద్యోగానికి మారినపుడు వేరే ఉద్యోగం వచ్చేంత వరకు అందులో కొనసాగాలని సూచించారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 9 స్కిల్‌హబ్‌లు, ఒక స్కిల్ కళాశాల ద్వారా అవసరమైన వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నా మన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిల్లో 14 జాబ్‌మేళాలు నిర్వహించి 2,600 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎం.డి. డా.వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 600 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థలు నమోదయ్యాయన్నారు. ఒక్కో జిల్లాలో 20 కేంద్రాల వరకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. యువత ఏపి స్కిల్ యూనివర్సల్ అప్లికేషన్ తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకొని అందులో తమ వివరాలను నమోదు చేసు కోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఇందులో నమోదుచేసిన వివరాలతో ఆ యాప్‌లోనే రెస్యూమ్ తయారవుతుందని, దీంతోపాటు ఆయా యువత ఏరంగంలో శిక్షణ పొందాలని భావిస్తున్నారో తెలియజేసి నట్లయితే వారు నివసిస్తున్న ప్రాంతానికి సమీపంలో సంబంధిత శిక్షణ ఇస్తున్న సంస్థను తెలియజేసి అక్కడ శిక్షణ పొందేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ జాబ్‌మేళాకు 4 వేల మంది హాజరవుతారని దీనిద్వారా కనీసం రెండు వేల మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయాలని భావిస్తున్నామని చెప్పారు. ఈ జాబ్‌మేళాకు వచ్చిన ప్రతి అభ్యర్థి ఉద్యోగంతో ఇంటికి వెళ్లాలని ఆశిస్తున్నట్టు సితం కళాశాల కరస్పాండెంట్ మజ్జి శశిభూషణరావు అన్నారు. యువత ఉద్యోగం ఎక్కడ వచ్చినా వెళ్లిచేసేందుకు సిద్ధంగా వుండాలన్నారు. ఏ మేరకు జీతాలు ఇస్తారనే విషయాలపై కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎం.డి.లు ఆయా సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. జాబ్ మేళా కు హాజరైన అభ్యర్థులందరికీ సితం కళాశాల యాజమాన్యం సహకారంతో మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందించే ఏర్పాట్లు చేశారు. 87 సంస్థలకు నాలుగంతస్తుల్లో గదులు కేటాయించి అభ్యర్థుల ఇంటర్వ్యూలకు ఏర్పాట్లు చేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.ఎన్.గోవిందరావు నేతృత్వంలో జిల్లా ఉపాధి అధికారి అరుణ తదితరులు జాబ్‌మేళాలో అభ్యర్థులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రాంతీయ ఉపాధి కల్పన అధికారి ఉమామహేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి, ప్రాంతీయ స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ రోహిణి, ఉత్తరాంధ్ర జిల్లాల నైపుణ్యాభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ వచ్చేవరకూ చేర్పులు, తొలగింపులు : కలెక్టర్ నాగలక్ష్మి

ఉత్తమ ఎన్నికల అధికారిగా ఎంపికైన కలెక్టర్ కు అభినందనలు

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చేవరకు చేర్పులకు, తొలగింపులకు అవకాశం ఉటుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. నామినేషన్లు పూర్తి అయ్యే వరకు ఓటర్ల నమోదు ఉంటుందన్నారు. అయితే ఫారం 7, ఫారం 8 లు స్వయంగా ఓటరు మాత్రమే దరఖాస్తు చేయాలనీ, వారి తరపున చేయడానికి అవకాశం లేదని స్పష్టం చేసారు. కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా తుది ప్రచురణ అనంతరం కొన్ని పెండింగ్ అంశాలున్నాయని ఫోటోలు సక్రమంగా లేనివి 1233, పాస్‌బుక్, ఆదార్ కార్డు, నాన్ హ్యూమన్ ఫోటోలు ఉన్నవి 165, డూప్లికేట్స్ 597 , తప్పుగా పేర్లు పైనవి 299, పెండింగ్ ఉన్న డెత్ కేసులు 1334, తప్పు డోర్ నెంబర్లు గలవి 383, జ0క్ డోర్ నెంబర్లు 568, ఒకే ఇంట్లో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి 21, ఒకే కుటుబం నుండి వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటు కలిగిన వారు 162 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ నాగలక్ష్మి ఎంపిక కావడం పట్ల సమావేశం లో రాజకీయ పక్షాల ప్రతినిధులు కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. డూప్లికేషన్ క్లియర్ చేయడం లోను, పారదర్శకంగా వ్యవరించి స్వచ్ఛమైన జాబితాను రూపొందించడం లో కలెక్టర్ పాత్ర ప్రసంసనీయమని కొనియాడారు. అందరి సమిష్టి కృషి తో చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జెసి కె. కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, ఈఆర్ఓ లు వెంకటేశ్వర రావు, సుధా రాణి, వై.సి.పి నుండి రోంగలి పోతన్న, ఆప్ నుండి దయానంద్, బి.ఎస్.పి నుండి సోములు, టిడిపి నుండి కుటుంబ రావు, బిజెపి నుండి రాజేష్ వర్మ , తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన ప్రహరీగోడ నిర్మాణానికి ఎమ్మెల్సీ రఘురాజు శంఖుస్థాపన

విశాలాంధ్ర - శృంగవరపు కోట: ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధులు అంచనా వ్యయం రూ.4లక్షలతో చేపట్టబోయే శ్మశాన ప్రహరీగోడ నిర్మాణానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బుధవారం శంఖుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి నండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, స్థానిక సర్పంచ్ ఎమ్.సరోజిని, ఎం.పి.టి.సి బోజంకి వెంకటలక్ష్మి, మాజీ ఎం.పి.టి.సి బోజంకి గోవింద, వైస్ సర్పంచ్ మెరపల పురుషోత్తమనాయుడు, రామస్వామిపేట సర్పంచ్ శర్మ, వార్డు మెంబర్లు విశ్వనాథం, నరసింహనాయుడు, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జగదీష్, సీనియర్ నాయకులు గొల్లు రామునాయుడు, నాయకులు కాంతరాజు, ఎమ్.శ్రీనివాస్, గంగరాజు, రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో కుంటుపడ్డ రాష్ట్రాభివృద్ధి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

- రెండో రోజు సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రాభివృద్ధి వెనుక బడిందని, పరిశ్రమలు వెళ్లి పోయి చదువుకున్న యువకులు వలసలు పోతున్నారని గొంప క్రిష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో 2వ రోజు శృంగవరపుకోట మండల పరిధిలో ఉన్న శివరామరాజుపేట, కొత్తూరు, వెంకటరమణపేట, తిమిడి, వసి, ఉసిరి, ఎస్.కోట తలారి, వినాయకపల్లి గ్రామం వరకు సైకిల్, బైకు ర్యాలీని నాయకులు, కార్యకర్తలు బుధవారం నిర్వహించారు. అనంతరం వినాయకపల్లి గ్రామంలో నిర్వచించిన సభలో గొంప క్రిష్ణ మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత యువతను చెప్పుకోలేని స్థితిలో మోసం చేశాడని, ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లేటట్టు చేశాడన్నారు. చంద్రబాబు నాయుడు తన ముందు చూపుతో ఎంతో అభివృద్ధి చేసారని, దీనికి మంచి ఉదాహరణ హైదరాబాద్ నగరమని అలాంటి దూరదృష్టి ఉన్న నాయకుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన భాధ్యత యువత, రాష్ట్ర ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి రైతులకు ఏమి చేయలేకపోయాడని, గత టీడీపీ హయాంలో చంద్రబాబు రైతులకు ఇన్సూరెన్స్, సబ్సిడీ ఎరువులు, ట్రాక్టర్లు అందించారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆదారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), కొరుకొండ శ్రీను (వసి మాజీ సర్పంచ్), గనివాడ సన్యాసి నాయుడు(విన్యకాపల్లి సర్పంచ్), ఇందుకూరి శ్రీనిరాజు (రాజిపేట సీనియర్ నాయుకులు), మతల ఎర్రినాయుడు (మాజీ ఎంపీటీసీ-పెదకండేపల్లి), అప్పలసత్యం (మాజీ సర్పంచ్-రేవళ్లపాళెం), నాయుడు (వీరభద్రపేట మాజీ సర్పంచ్), అప్పలనాయుడు (కొట్యాడ సీనియర్ నాయుకులు), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు- ఎస్.కోట), బంగారునాయుడు (సీతమ్మపేట సీనియర్ నాయుకులు), బొబ్బిలి అప్పారావు (గ్రామ పార్టీ అధ్యక్షులు-కృష్ణాపురం), త్రినాద్ (గ్రామ పార్టీ ప్రెసిడెంట్-మామిడిపల్లి), మోపాడ అప్పారావు, శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన జెసి కె.కార్తీక్



విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా జాయింట్ కలెక్టర్ గా కొల్లాబత్తుల కార్తీక్ బుధవారం బాధ్యత స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జేసీగా పనిచేసిన ఆయన, జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జెసి కార్తీక్ కు వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై దృష్టి పెడతానని చెప్పారు. ముఖ్యంగా విజయనగరం ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియోజకవర్గం పై దృష్టి సారిస్తానని, ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. రెవెన్యూ అంశాలతో బాటు అసైన్ భూముల క్రమబద్దీకరణ, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు, కౌలు రైతులకు రుణాలు, పంట కోత ప్రయోగాలు మొదలగు అంశాలతో పాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి వేగవంతం చేస్తామన్నారు. అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక తదితర శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఆయా శాఖల ప్రగతిపై జెసి చర్చించారు.

కొణతాల రామకృష్ణని కలిసిన గురాన అయ్యలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: మాజీ మంత్రి కొణతాల రామకృష్ణని జనసేన నేత గురాన అయ్యలు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఆశయమని, మహిళలకు వైస్సార్సీపీ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలిచిందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం బొబ్బిలి మండల పరిషత్ కార్యా లయంలో నిర్వహించిన వైస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైస్సార్ ఆసరా పథకం ద్వారా బొబ్బిలి మండలానికి మరియు బొబ్బిలి మున్సిపాలిటీ కి నాలుగో విడతలో 2310 స్వయం సహాయక సంఘాల్లో గల 25870 మంది మహిళలకు గాను 55కోట్ల 15లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీలను అమలు చేస్తున్నారన్నారు.మహిళల కోసం గతంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయలేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అర్హులైన ప్రతి లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందంజలో ఉన్నారు అని పేర్కొన్నారు. గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. అనంతరం పొదుపు మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే శంబంగి చేతుల మీదుగా నమూనా చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, గోళగాన రమాదేవి,వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు, పార్టీ అధ్యక్షులు చోడగంజి రమేష్ నాయుడు, ఉత్తరావల్లి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్లు రేజేటి ఈశ్వర రావు, తమ్మిరెడ్డి దామోదర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

Government of Andhra Pradesh
Endowments Department
E-PROCURMENT TENDER NOTICE
Re Construction temple Sri Ramamandiram, J.Gumadam (V), Bondapalli(M), Vizianagaram District.NIT NO.P/COE/1603/2023, Dt.19.12.2023. For further details log on to website **"https://tender.apeprocurment. gov.in"** for further details contact Ph.9440394999.

EXECUTIVE AUTHORITY
Sri Ramamandiram
J-Gumadam (V), Bondapalli (M), Vizianagaram District.

నోటీస్
మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో
EP.20/2022; O.S. 90/2018
పూడి పాపయ్య ... డిక్రీ హోల్డర్
చిల్లా శ్రీనివాసరావు వగైరా. ... జె.డి.ఆర్.టు
1. చిల్లా శ్రీనివాస రావు, 53 సం. తండ్రి పుష్కరం, శ్రీరామ్ నగర్ కాలనీ, రామభద్రపురం 2. చిల్లా శోభారాణి, 45 సం. భర్త శ్రీనివాసరావు శ్రీరామ్ నగర్ కాలనీ, రామభద్రపురం
ఇందలి డిక్రీ హోల్డర్, పై నెంబర్ లో మీపై దాఖలు చేసిన అమలు గ్రంధము **తే. 02.02.2024** దీ ని వాయిదా అయి ఉంది. ఆ దినము మీరు శ్రీ కోర్టు వారి యెదుట ఉదయం 10.30 ని. లకు స్వయము గా గాని, మీ అధీకృత ఏజెంట్ ద్వారా గాని మీ వాదన దాఖలు చేసుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున పై అమలు గ్రంధము పరిష్కరించబడును.
(శ్రీ కోర్టువారి ఆదేశములతో)
తిరుపతి పాణిగ్రాహి
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది
సెల్ : 9440180660
అల్లంరాజు స్ట్రీట్, బొబ్బిలి

18 సం॥లు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి : జేసీ గోవిందరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: 18 సం.లు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు మాట్లాడుతూ జనవరి 22వ తేదీన ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేయడం జరిగిందని, అయినా నామినేషన్లు చివరి తేది వరకు ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా చేరుటకు అవకాశం ఉంటుందని, వారి పేర్లను సప్లిమెంటరీ జాబితా ద్వారా విడుదల చేయడం జరుగుతుందని కావున 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, అడ్రసు మార్పు, సవరణలు చేసి సరిదిద్దుటకు అవకాశం కలదని, కావున ఓటరు లిస్టులో అటువంటివి ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువస్తే విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శుద్దమైన ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వార్తా పత్రికలలో వచ్చే కథనాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింటు కలెక్టరు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు మాట్లాడుతూ జనవరి 1, 2024 నాటికి ప్రతిపాదిత ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4 నియోజకవర్గాలలో మొత్తం ఓటర్లు 7,75,598 మంది కాగా వారిలో 3,78,764 మంది పురుషులు, 3,96,766 మహిళలు, 68 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. జనవరి 13వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 1575 ఫారాలు స్వీకరించగా, వాటిలో 118 ఫారాలు పరిష్కరించి ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 3ఆమోదం చేయడం జరిగిందని, 12 తిరస్కరణకు గురయ్యాయని, 1442 పరిష్కరించవలసి ఉందని తెలిపారు. వీటిలో 69 చేర్పులు, 8 తొలగింపులు, 41 సవరణలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి ప్రతినిధి వి. శ్రీనివాసరావు, టిడిపి ప్రతినిధి జి. వెంకటనాయుడు, సిపిఎం ప్రతినిధి రెడ్డి వేణు, సిపిఐ ఇ. వెంకటనాయుడు, బిఎస్పీ పార్టీ ప్రతినిధి టి. వెంకటరమణ, ఆప్ పార్టీ ప్రతినిధి పి. రవికుమార్, లోక్ సత్తా ప్రతినిధి అల్లం ప్రభాకరరావు పాల్గొన్నారు.

చెముడు గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-మక్కువ: మండలంలోని చెముడు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు ను సర్పంచ్ బొంగు రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి గత మూడు రోజులుగా గ్రామంలోని ఖాళీ స్థలాలలో కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొల గిస్తున్నారు. సుమారు పదిమంది కార్మికులు తో ఈ పనులు చేపడుతున్నట్లు స్థానిక వైసిపి నాయకులు బొంగు భీమేశ్వరరావు తెలిపారు గ్రామంలో ఏ విధమైన అంటురోగాలు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

గంజాయి పట్టివేత : పోలీసు అదుపులో నిందితులు

విశాలాంధ్ర -పాచిపెంట: గంజా యి అక్రమంగా తరలిస్తుండగా పాచిపెంట మండలం పికోనవలస వద్ద మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ లు చేస్తుండగా ఒడిస్సా వైపు నుండి వస్తున్న ఈ ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్టు సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు విలేకరు లకు తెలిపారు. ఎస్ఐ నారాయణరావు పోలీస్ సిబ్బంది పీ కొనవలస చెక్ ప్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా ఈ ముగ్గురు నడిచి వస్తుండగా వారు పట్టు పడినట్లు సిఐ తెలిపారు. అక్రమ రవాణా చేస్తున్న 24 కేజీల గంజాయిను స్వాధీన పరుచుకుని జాతర కుమార్' రాజ్ పూర్ 'బాలసాద్' ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏఎస్ఐ ముసలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

కురమాన విజయ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయునిగా సుదీర్ఘకాలం సేవలు అందించి నేడుపదవీ విరమణ చేసిన కురమాన విజయ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు. బుదవారం సీతానగరంలో జరిగిన పదవీవిరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విజయ్ ను దుస్సాలువతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పటిసి బాబ్జి, ఎంపిడిఓ ప్రసాద్,మండల విద్యాశాఖాధికారులు సూరిదేముడు, వెంకటరమణ, స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ ఇల్లా ప్రసన్న లక్ష్మి, ఎస్ ఎం సి చైర్మెన్ లక్ష్మి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కురమాన జోగారావు, గౌరునాయుడు, మోహనరావు, ఈశ్వర రావు, శ్రీనివాసరావు, హెచ్ ఎం సుమతి, చినభోగిలిసర్పంచ్ కురమాన రాధ శ్రీనివాసరావు,మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిదులు, నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఎమ్మార్సి సిబ్బంది, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంఓ

విశాలాంధ్ర-కొమరాడ: వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహన్రావు బుధవారం చోళ పదం పంచాయతీ రబ్బ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు గత రెండు మూడు రోజుల క్రితం ఒక చిన్నారి మృతి చెందిన ఈ విషయం తెలుసుకొని జిల్లా మలేరియా అధికారి రబ్బ గిరిజన గ్రామంలో. ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్య సిబ్బంది ని ఆరా తీశారు. అక్కడ నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి జ్వర లక్షణాలతో ఉన్నవారికి నిర్వహించిన రక్త పరీక్షలను,వాటి నివేదికలను పరిశీలించారు. వారికి తగు మందులు అందజేసి ప్రతీ రోజూ పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.మారు మూల గ్రామం అయినందున అవసరమైనమందులు,పరీక్షలు ,ఎప్పటికప్పుడు ఆరోగ్య సర్వే చేసి నివేదికలను విధిగా ఆరోగ్య కార్యాలయానికి తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. జ్వరాలను గుర్తించడంలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్కడ ప్రజలతో డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చినా వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని అవసరమైన మందులు,పరీక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు.త్రాగు నీటిని కాచి చల్లార్చి తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆయన దోమల ప్రభావిత ప్రదేశాలను పరిశీలించి,వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని,అవసరమైన చోట పారిశుధ్య నిర్వహణ చేయించాలని పంచాయతీ సెక్రటరీ, సూపర్ వైజర్స్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బి.శామ్యూల్,ఏఎంఓ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ బి.తారకరామారావు,సబ్ యూనిట్ అధికారి సిహెచ్. దనుంజయరావు,సిహెచ్ఓ బంగారుబాబు, లక్ష్మి,రజని, తేజేశ్వరి, సురేష్, ఆశాకార్యకర్తలు,వాలంటీర్లు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం...

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని తిత్తిరి పంచాయతీ గేదెలాగూడ గ్రామానికి చెందిన యువతి ఆరిక రావియ్యా(16) గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బంధువులు నీలకంఠపురం ఆరోగ్య కేంద్రంనకు తరలించారు. పీహెచ్‌సీ డాక్టర్ పి అభినవ్ కుమార్ ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు రిఫర్ చేశారు.ఆత్మహత్య చేసుకోటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

మున్సిపల్ కమిషనర్‌గా రామ అప్పలనాయుడు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/రాజాం: రాజాం మున్సిపల్ కమిషనర్‌గా జె రామ అప్పలనాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మున్సిపాలిటీలో ఇంచార్జ్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న మేనేజర్ నాగరాజ్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామ అప్పలనాయుడు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ బదిలీ పై ఇక్కడికి రావడం జరిగిందని, గతంలో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ గా 2022వ సంవత్సరం ఆగస్టు 25వ తేదీ నుంచి సుమారుగా 16 నెలలు పార్వతీపురం మున్సిపాలిటీలో ప్రజా ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు కార్యాలయం సిబ్బంది సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషిచేయడం జరిగిందన్నారు. ఈ మున్సిపాలిటీలో కూడా అందరి సహకారంతో అభివృద్ధికి తనవంతు కృషి జరుగుతుందన్నారు. భాద్యతలు స్వీకరించిన కమిషనర్ కు మేనేజర్ నాగరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ సీ హెచ్ ప్రసాద్, టిపివో బాలరాజు తో పాటు ఇంజనీరింగ్, ప్రణాళిక, రెవెన్యూ పరిపాలన విభాగ అధికారులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పోలింగు కేంద్రాలు పరిశీలించిన ఆర్డీఓ హేమలత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ, వెంకటపురం, కృష్ణరాయపురం గ్రామాల్లోని పోలింగు కేంద్రాలను పార్వతీపురం ఆర్డీఓ కె హేమలత బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పోలింగు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు గూర్చి ఆరా తీశారు. ఏప్రిల్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చేయాల్సిన పనులపై బిఎల్ఓ లతో మాట్లాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్వీ రమణ, ఈఓపిఓఆర్డీ కుమార్ వర్మ, బిఎల్ఓలు, ఆయా పాఠశాలల హెచ్ఎం లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకై మాక్‌డ్రైవ్

విశాలాంధ్ర-బెలగాం: రహదారి భద్రతా మాసోత్సవాలు 2024 భాగంగా రాష్ట్ర రవాణా శాఖ కమీషనరు, విజయవాడ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా రవాణా శాఖాధికారి సి. మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది స్కూల్ బస్సు, స్కూల్ ఆటో డ్రైవర్లు, సిసి బస్సు, స్టేజ్ కేరేజ్ బస్సు డ్రైవర్లకు పార్వతీపురం కేంద్రం ఫైర్ ఆఫీసర్ పి. పైడిరాజు తన అగ్నిమాపక సిబ్బంది సహకారంతో గ్యాస్, ఎలక్ట్రికల్ ద్వారా బస్సులలో జరిగే అగ్ని ప్రమాదాల నుండి రక్షణ, వాటిని ఆర్పడంపై అవగాహన(మాక్‌డ్రైవ్) కల్పించి వాహన డ్రైవర్లతో ప్రాక్టికల్ గా డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ ఎం. శశి కుమార్, మెడికల్ ఆఫీసర్ పి. నారాయణరావు, వాహన డ్రైవర్లకు ఆరోగ్యం, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ ప్రమాదాలు, అధిక ప్రయాణికులతో ప్రయాణం, హెల్మెట్ ధారణ, ఓవర్ స్పీడ్ యితర రహదారి భద్రతపై పూర్తి అవగాహన కల్పించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి స్కూల్ బస్ నందు తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలను నివారించే యంత్రమును అమర్చుకోవాలని సూచించారు. మంటలను ఆర్పే యంత్రమును విధిగా రెన్యువల్ చేసుకోవాలని, స్కూల్ బస్సు డ్రైవర్లు స్కూల్ పిల్లలను తరలించే వాహన డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపకూడదని సూచించారు. స్కూల్ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. సీతారాం, జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుళ్లు, హెూం గార్డు, అగ్నిమాపకశాఖ ఫైర్ మేన్ లు పి. ఈశ్వరరావు, కె. కిశోర్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారునికి వైఎస్సార్ బీమా

విశాలాంధ్ర-కురుపాం: వైస్సార్ బీమా లబ్దిదారైన లంక గోపినాధం మరణించటం తో అతని భార్య, నామినీ లంక జయంతి కి తక్షణ సహాయం కింద 10వేలను సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకరరావు, ఎంపీటీసీ గుదారి విద్యారాణి, మాజీ ఎంపీపీ, మార్కెటింగ్ డైరెక్టర్ అనిమి ఇందిరాకుమారి చేతులమీదుగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పేద కుటుంబాలకు వైఎస్సార్ భీమా అండగా నిలుస్తుందని అన్నారు. లో వైసీపీ నాయకులు సత్తిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్ పాల్గొన్నారు.

సూడిగాం, మూడడ్లవలస, ఉక్కాడవలసలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని సూడిగాం, మూడడ్లవలస, ఉక్కాడవలస గ్రామాల్లో బుదవారం బాబు భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.మూడడ్లవలస గ్రామం ప్రజలు విజయ్ చంద్రకు అడుగడుగునా హారతులుఇచ్చి ఘనస్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో గొట్టాపు వెంకటనాయుడు, బోనుదేవీ చంద్రమౌళి, గౌరజాన చంద్రమౌళి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిట్లోకే సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల ద్వారా సేవలు

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: ప్రజల ముంగిట్లోకే గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ద్వారా సేవలు ను అందించే ఘనత రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లకే సొంతం అని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. బుధవారం కురుపాం మండలంలో కోటి42 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ప్రారంభించారు.అందులో కురుపాం2 రైతు భరోసా కేంద్రం 21.80 లక్షలు, బియ్యాలవలస సచివాలయం 42 లక్షలు, రైతు భరోసా 21.80 లక్షలు, కిచ్చాడ రైతు భరోసా 21.80 లక్షలు, సచివాలయం 35 లక్షలుతో నిర్మాణాలు పూర్తి చేశారని అన్నారు.మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయం ద్వారాను ,ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్న వాలంటరీ వ్యవస్థ దేశం గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే రైతులు కు అవసరమైన అన్ని సేవలు స్థానిక రైతు భరోసా కేంద్రం లోనే అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, నాయకులు అంధవరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించిన జెసి కార్తీక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీలను పట్టణంలోని డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ బుధవారం ప్రారంభించారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయి పోటీల్లోని విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ అంశాల్లో నాలుగు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఆయా క్రీడాంశాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల ప్రారంభ కార్య క్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఎస్‌డిఓ అచ్యుత రావు, సెట్విజ్ సిఇఓ రాంగోపాల్, పలువురు కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

విధుల్లో క్రమశిక్షణ, అంకితభావమే ఉన్నతంగా నిలుపుతోంది..

ఆత్మీయ వీడ్కోలు సభలో ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ట్రాఫిక్ ఎస్ఐ కుంచే విజయ వరప్రసాద రావు, ఎఆర్ఎస్ఐ ములగపాటి వెంకట రమణలకు జిల్లా పోలీసు శాఖ తరుపున జిల్లా ఎస్పీ ఎం.దీపిక చేతుల మీదుగా బుధవారం పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎస్పీ దీపిక మాట్లాడుతూ ఎస్ఐ కుంచే విజయ వర ప్రసాదరావు, ఎఆర్ఎస్ఐ ములగపాటి వెంకట రమణలు పోలీసుశాఖకు సుదీర్ఘ కాలం నిస్వార్థంగా సేవలందించి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు. విధి నిర్వహణలో వారు చూపిన క్రమశిక్షణ, అంకిత భావమే పోలీసుశాఖలో వారిని ఉన్నతంగా నిలిపిందన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఇరువురు కూడా వారి విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించడంతోపాటు వారి కుటుంబాన్ని కూడా ఉన్నతంగా తీర్చిదిద్ది, వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి, మంచి ఉద్యోగాలు సాధించి, సమాజంలో మంచి గౌరవస్థానం కల్పించారన్నారు. ఉద్యోగ విరమణ తరువాత కూడా వ్యక్తిగత శ్రద్ధతో ఆరోగ్యంను కూడా కాపాడుకొంటూ, కుటుంబంతో కొంత సమయాన్ని గడిపే విధంగా చూసుకోవాలని, సమాజానికి మంచి చేసేందుకు కృషి చెయ్యాలని ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు సూచించారు.అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన విజయనగరం ట్రాఫిక్ ఎస్ఐ కుంచే విజయ వర ప్రసాదరావు, ఎఆర్ఎస్ఐ ములగపాటి వెంకట రమణ దంపతులను జిల్లా పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ ఎం.దీపిక సాలువలు, పూలమాలలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను, పండ్లు, నూతన వస్త్రాలను ప్రధానం చేసి "ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదే విధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున జిల్లా ఎస్పీజ్ఞాపికను, చెక్కు అందజేసారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు తమ సర్వీసులో సహకరించిన అధికారులు, సహచర ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సేవలను గుర్తిస్తూ జిల్లా పోలీసుశాఖ తరుపున ఎస్పీ తమకు "ఆత్మీయ వీడ్కోలు"ను పలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ మండా జావలి ఆల్ఫాన్స్, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ డి.విశ్వనాథ్,ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐలు కె.కె. వి. విజయనాథ్, ఇ.నర్సింహమూర్తి, టాస్కోర్స్ సిఐ అశోక్ కుమార్, ఆర్ఐ శ్రీనివాసరావు, గోపాల నాయుడు, రమణమూర్తి, ఆర్ఎస్ఐలు మరియు ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

పేదల ఆశాదీపం జగనన్న ప్రభుత్వం

- ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య
- ఆసరా సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గజపతినగరం: మహిళలు పేద ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి వారు గర్వంగా తలెత్తుకునేలా చేయ డానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు గజపతినగరంలో బుధవారం ఆసరా సంబరాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకత తో కూడిన పరిపాలన అందిస్తున్నామని అన్నారు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇటువంటి సిఫార్సులు లంచాలకు తావు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కు తుందని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగు నింపాలని వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని గౌరవంగా తలెత్తుకునేలా లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గజపతినగరం నియోజకవర్గంలో ప్రతి ఊరికి త్రాగునీరు, సాగునీరు, బడి గుడి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి రోడ్లు తో అభివృద్ధి అందించా అన్నది తమ లక్ష్యం అని చెప్పారు ప్రజల సంక్షేమం వారి ఆరోగ్యం కోసం నిరంతరం తపన జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు అభివృద్ధి సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు అనంతరం ఎమ్మెల్సీ రఘు రాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసు కొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారానికి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుంటూ సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు రుణభారం నుంచి విముక్తి చేసేందుకు అమలు చేస్తున్న ఆసరా పథకం కింద ఇప్పటికే మోడీ విడతలగా చెల్లించడం జరిగిందని నాలుగో విడత కింద మండలంలో సుమారు 8.51 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు మహిళల సంతోషమును మార్చి వారికి అగ్ర తాంబూలం ఇస్తున్నామన్నారు ప్రజలకు ఇంగ్లీష్ మీడియం చదువుల కళ నెరవేర్చడమే కాకుండా వారు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థికంగా అండగా నిలుస్తామని అన్నారు గజపతినగరం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు సూర్యనారాయణ రాజు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక జడ్పిటిసి గార తౌడు ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సామంతుల పైడిరాజు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధ రావు మండల సురేష్ కర్రి రాము నాయుడు రేగ సురేష్ ఎంపీపీలు దమయంతి శ్రీదేవి ఎంపీడీవో కిషోర్ కుమార్ ఏవో సుదర్శనం వెలుగు ఏపిఎం యు జగదీష్ కుమార్ సీసీలు వివో ఏలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించిన అదితి గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో 28, 8వ డివిజన్ లలో రాజీవ్ నగర్ కోలనీ, లంకవీధి, స్టేడియం కోలనీ మొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించి, నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ అసమర్ధ పాలన పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, అన్ని రకాల వస్తువుల ధరలు పెంచి, పన్నులు వేసి ప్రజలను అవస్థలకు గురిచేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో ఐవిపి రాజు, బొద్దుల నర్సింగరావు, కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల వరప్రసాద్, సాగి వెంకటరమణ తదితర తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రబీపంటలు పరిశీలించిన ఆర్డీఓ హేమలత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినబోగిల గ్రామంలో రబీపంటలో ఈపంట నమోదును ఆర్డీఓ హేమలత బుదవారం సందర్శించారు. సామాజిక తనిఖీలో భాగంగా చినబోగిలోని చుక్క సింహాచలం రైతుకు చెందిన మొక్కజొన్న పంటను క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహాశీల్దార్ ఎన్వీ రమణ, మండల వ్యవాయాధికారి అవినాష్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ రఘురాజు శంఖుస్థాపన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ సాధారణ నిధులు రూ.9.80 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బుధవారం శంఖుస్థాపన పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, స్థానిక సర్పంచ్ ఎమ్.సరోజిని, ఎం.పి.టి.సి బోజంకి వెంకటలక్ష్మి, మాజీ ఎం.పి.టి.సి బోజంకి గోవింద, వైస్ సర్పంచ్ మెరవల పురుషోత్తమనాయుడు, రామస్వామిపేట సర్పంచ్ శర్మ, వార్డు మెంబర్లు విశ్వనాధం, నరసింహనాయుడు, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జగదీష్, సీనియర్ నాయకులు గొల్ల రామునాయుడు, నాయకులు ఎమ్.శ్రీనివాస్, గంగరాజు, రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

కులగణన సర్వేను ఎంపిడిఓ, ఈఓపిఆర్డీలు పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పలు పంచాయతీలలో జరుగుతున్న కులగణన సర్వేను బుదవారం ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ లు పరిశీలించారు. మండలంలోని 35గ్రామ పంచాయతీలో 75శాతం కుటుంబాల సర్వే పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. వాలంటీర్లు ,సచివాలయం సిబ్బంది కలిపి సర్వే చేస్తున్నట్లు తెలిపారు.19వేల 305 కుటుంబాలలో సర్వే లక్ష్యమని తెలిపారు. వారితోపాటు సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

నారాయణ ఒలింపియాడ్, సిఓ పాఠశాలలో పాక శాసనుల ప్రావీణ్యత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విద్యార్థులకు వంటలలో నైపుణ్య శిక్షణా కార్యక్రమం మంగళవారం స్థానిక ఎస్వి నగర్‌లో గల నారాయణ, ఒలింపియాడ్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్యామ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు వారి వారి ప్రతిభలకు అనుగుణంగా వంటలు తయా రుచేశారని నిరంతరం విద్యాభ్యాసంలో మునిగితేలు తున్న విద్యార్థులకు కొంత ఆటవిడుపుగా సర్వతో ముఖాభివృద్ధి కొరకు ఇలాంటి పోటీలు తోడ్పడతాయని విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండేలా తయారు చేయడమే తమ పాఠశాల ప్రధాన ధ్యయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరాం, రీజనల్ ఇంచార్జ్ రాజేష్, కోఆర్డినేటర్లు వెంకట జయకృష్ణ, దమయంతి, ఏఓ సన్యాసిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం లో ఘనంగా వై యస్ ఆర్ ఆసరా సంబరాలు

విశాలాంధ్ర-భోగాపురం: చంద్రబాబు చెప్పేవన్నీ అబద్దాలే నని, అతను చెప్పేదొకటి చేసేది ఇంకొ కటని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. భోగాపురంలో వైయస్ఆర్ ఆసరా 4వ విడత సంబ రాలు బుధవారం మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అట్ట హాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలు, రైతులు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి రుణాలు మాఫీచేయకుండా ప్రజలను మోసగించారని అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందించి అందరిని ఆదుకున్నారని అన్నారు. అనంతరం నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ మండలంలో వై యస్ ఆర్ ఆసరా నాలుగు విడతలలో ఆసరా కింద 1055 సంఘాలుకు గాను 11933 మంది లబ్దిదారులకు సుమారు 29.69 కోట్లు అందించిన ఘనత జగన్మోహనరెడ్డిదే నని అన్నారు. పిల్లల దగ్గర నుండి వృద్ధుల వరకు అందరికి సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. అందుకే ప్రజలందరూ ఓటువేసే ముందు గత ప్రభుత్వానికి ఇప్పటికి తేడా గమనించాలని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు,ప్రతీ ఇంటికి వచ్చి సేవలు అందిస్తున్న వాలంటీర్లు,సచివాలయాలు ఉండవని అన్నారు. అందుకే ఓటు వేసే ముందు అలోచించి రానున్న ఎన్నికలలో ఫ్యాన్‌గుర్తుకే ఓటు వేసి జగన్నను మళ్ళి గెలిపించుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు, జడ్పీటీసీ పడాల మంజులత, వైస్ ఎంపిపి రావాడ బాబు, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచులు ఎంపిటిసి లు, కన్వీనర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు

మాట తప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

అండగా నిలవాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల పిలుపు
మళ్లీ గెలిపిస్తే సమస్యలు లేని పట్టణంగా విజయనగరం
పెద్దచెరువును సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇచ్చిన మాటపై నిలబడేవాడే నిజమైన నాయకుడని, అటువంటి మన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. మాట తప్పడం, మడమ తిప్పడం జగన్ మోహనరెడ్డికి అలవాటు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నాలుగోవిడత ఆసరా నిధులను జమచేసిన ముఖ్యమంత్రిని మహిళలంతా అండగా ఉండి, ఆశీర్వదించాలని కోరారు. నాలుగో విడత ఆసరా సంబరాలను స్థానిక రాజీవ్ స్టేడియంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కోలగట్ల మాట్లాడుతూ, 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలేవీ అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. 2019 ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలన్నిటినీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి దక్కుతుందన్నారు. పాలనలో తేడాను ప్రజలే బేరీజు వేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడం తమ ప్రభుత్వ గొప్పతనంగా పేర్కొన్నారు. నాడూ-నేడుతో రూపురేఖలు మార్చుకున్న మన ప్రభుత్వ పాఠశాలలను తిలకించాలని, మారిన మెనూతో రుచికరంగా అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఒక్కసారి రుచి చూడాలని కోరారు. పిల్లల కంటిచూపు మెరుగుపరిచేందుకు వైఎస్ఆర్ కంటి వెలుగు, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్య శ్రీ, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ చేయూత, చేదోడు తదితర సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షలమందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని కొనియాడారు. ప్రజలంతా మరోసారి ముఖ్యమంత్రికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు కావడం తమ నైజమని కోలగట్ల అన్నారు. కరోనా కష్టసమయంలో కూడా నిరంతం ప్రజలకు తాము అందుబాటులో ఉన్నామని, ఆపద సమయంలో అన్ని విధాలా ఆదుకున్నామని గుర్తు చేశారు. విజయనగరం పట్టణంలో ఇటీవల కాలంలో వచ్చిన మార్పును, జరిగిన అభివృద్దిని గమనించాలని కోరారు. తనను మళ్లీ గెలిపిస్తే విజయనగరాన్ని సమస్యలు లేని పట్టణంగా రూపొందిస్తానని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తానని, పెద్దచెరువును పూర్తిగా సుందరీకరణ చేస్తానని కోలగట్ల హామీ ఇచ్చారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, తన పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చారని చెప్పారు. నవరత్నాలు పథకం ద్వారా పేద ప్రజలను అన్ని విధాలా ఆదుకున్నారని అన్నారు. అర్హులందరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి జగన్ మోహనరెడ్డి మహిళల రుణమాఫీ సొమ్మును నాలుగు విడతల్లో పూర్తిగా చెల్లించారని చెప్పారు. వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఈ సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని ప్రజలను హెచ్చరించారు. కోలగట్ల వీరభద్రస్వామి ప్రజలకోసం నిరంతరం శ్రమించే నాయకుడని, నిత్యం ఆయన అందుబాటులో ఉంటారని అన్నారు. విజయనగరం పట్టణంలో జరిగిన విశేష అభివృద్దికి అందరూ గమనించాలని ఎంపి కోరారు.ఎంపిపి మామిడి అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయా యాదవ్, ఎఎంసి ఛైర్‌పర్సన్ శశి భార్గవి, పొదుపు సంఘాల సభ్యులు గంటా శ్రావణి, గౌరి తదితరులు మాట్లాడారు. మెప్మా పిడి సుధాకరరావు మాట్లాడుతూ, నాలుగో విడత క్రింద విజయనగరం పట్టణంలోని 37,406 సంఘాలకు చెందిన 33,368 మంది మహిళలకు రూ.25.8 కోట్లు, మండల పరిధిలోని 794 సంఘాలకు చెందిన 8,413 మంది మహిళలకు రూ.5.15కోట్లను విడుదల చేయడం జరుగుతోందని చెప్పారు. దీనికి సంబంధించిన చెక్కులను డిప్యూటీ స్పీకర్ చేతులమీదుగా మహిళలకు అందజేశారు. కార్యక్రమానికి ముందు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చిత్రపటానినికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావులను ఈ సందర్భంగా సత్కరించారు. డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తిని దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అరుణకుమారి, ఎంపిడిఓ గంటా వెంకటరావు, మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ ఎస్‌వివి రాజేష్, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, పార్టీ నాయకులు ఆశపు వేణు, జమ్ము శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, డిఆర్‌డిఏ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు 10న ప్రజ్ఞా వికాస పరీక్ష

విశాలాంధ్ర-బెలగాం: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), ఆం.ప్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక పార్వతీపురం సుందరయ్య భవనంలో పరీక్షకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాన పరీక్షల్లో పదో తరగతి పరీక్షలు కీలకమని, ఎంతటి మేధావులైన ఉత్తీర్ణత చదువులకై పదవ తరగతి పరీక్షల నుండే ప్రారంభమౌతారని, అటువంటి కీలకమైన పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిళ్లకు, భయాందోళనకు గురికాకుండా వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాస పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థులు తప్పకుండా పాల్గొని తమ ప్రతిభను గుర్తుంచుకోవాలన్నారు. ఈ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ జిల్లా మొదటి స్థానంకు రూ. 5వేలు , 2వ స్థానానికి రూ. 3వేలు జిల్లా 3వ స్థానానికి రూ. 2వేలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని, అలాగే మండల స్థాయిలో 200 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే మొదటి మూడు స్థానాలకు మెమొంటోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఫిబ్రవరి 7వ తేది లోపు ఫీజు రూ.25 చెల్లించి మీ పేర్లు నమోదు చేసుకొని, హాల్ టిక్కెట్లు తీసుకోవాలన్నారు. ఈ పరీక్ష పత్రంలో అన్ని సబ్జెక్టుల పైన ప్రశ్నలు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఓఎంఆర్ షీట్ విధానంలో ఉంటాయని, సబ్జెక్టుల వారీగా మార్కులు మేథ్స్- 20, సోషల్ స్టడీస్-20, ఇంగ్లీషు-20, ఎన్ఎస్-10, పిఎస్-10, తెలుగు-10, హిందీ-10 మొత్తం కలిపి 100 మార్కులకు పరీక్ష ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా పరీక్ష రాసే విద్యార్థులు ఈ ఫోన్ నెంబర్లను 9440565436, 7671994813 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె. రాజు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్, ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు ఎ. గంగారాం, సహాయ కార్యదర్శి అఖిల్, సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు కె. భాస్కర్, పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే చేరాలంటూ విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పది పాస య్యాక పార్వతీపురం ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ జె. రామారావు ఆధ్వర్యంలో అధ్యాపకులు 7 బృందాలుగా ఏర్పడి పార్వతీపురం పరిసరాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వెళ్లి పార్వతీపురం ప్రభుత్వ కళాశాలలో చేరాలని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అధ్యాపకులు కోరారు. అదేవిధంగా ఉల్లిభద్ర, గరుగుబిల్లి, రావుపల్లి, కొత్తూరు జిల్లా పరిషత్ హైస్కూల్ కి అధ్యాపకులు వెళ్లి పార్వతీపురం ప్రభుత్వ కళాశాలలో ఉన్న సౌకర్యాలను విద్యార్థులకు, ఎంఈఓ నాగభూషణ్ కు, హెచ్ఎం లకు పార్వతీపురం ప్రభుత్వ కళాశాలలో ఉన్న అవస్థాపన సౌకర్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.రవికుమార్, ఎస్. శ్రీనివాసరావు, సుకన్య, శాంతి, ధనలక్ష్మి, లక్ష్మణరావు, రామకృష్ణ, సత్యనారాయణ, శర్మ, శివ, కైలాష్, రవికాంత్, తేజ, డిటి నాయుడు, బాబ్జీరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పనికల్పించమంటే కేసులతో వేధింపు....

విశాలాంధ్ర-రామభద్రపురం : పనికల్పించమంటే కార్మికులపై కేసులు పెట్టి నివేదించడం ఇది ఎక్కడ న్యాయం అని ఇట్లా మాడిపల్లి గ్రామానికి చెందిన, లెంక తిరుపతిరావు, పోలి నాయుడు లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. సోంపురం వద్ద ఉన్న రాజరాజేశ్వరి మైనింగ్ కంపెనీలో చొక్కాపూ చిన అప్పలనాయుడు లేబర్ కాంట్రాక్టు తీసుకున్నాడని, దానిలో భాగంగా ఇట్లా మామిడిపల్లి సోంపురం గ్రామాలకు చెందిన కొంతమంది కార్మికులను ఒప్పందంపై రోజువారి కూలీలుగా కాంట్రాక్టర్ తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆరు నెలల నుంచి కంపెనీ లోపల కొంతమంది వర్కర్లతో గుట్టు చెప్పగా పనులు చేయించుకుంటున్నారు. ఈ విషయం తెలిసి కార్మికులందరూ కంపెనీ దగ్గర కు చేరుకొని పని కల్పించమని డిమాండ్ చేస్తే మాపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి వేదిస్తున్నారని అన్నారు. 14 సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టిచాకిరి చేయించుకొని ఈరోజు సంబంధం లేనట్టుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని కాంట్రాక్టర్ ను ప్రశ్నిస్తున్నారు. 2009లో 100 వంద రూపాయలు కూలీగా చేరామని 14 సంవత్సరాల తర్వాత 300 అయిందని అన్నారు. అలాగే గత ఆరు నెలల నుండి ఇంటి వద్ద కూలీలు అందరం కూర్చోవడంతో కుటుంబం కోసం గడవక చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కంపెనీ వారు కాంట్రాక్టర్కు 600 వేతనం చెల్లిస్తే కాంట్రాక్టర్ కూలీలకు 300 చెల్లించి 300 రూపాయలు కాం ట్రాక్టు జేబులో వేసు కోవడం జరుగుతుందని ఆరోపించారు. యాజమాన్యం స్పందించి వర్కర్లకు పని కల్పించి 600 రూపాయలు కూలి చెల్లించాలని అన్నారు. కంపెనీ వద్ద కూలీలందరూ కూర్చొని ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికుల పాల్గొన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేయాలి : ఎంపిపి పొట్నూరు ప్రమీల

విశాలాంధ్ర-గుర్ల : అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేయడం వల్ల గ్రామాల అభివృద్ధి చెందుతాయని. ఎంపిపి పొట్నూరు ప్రమీల అన్నారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు ధాన్యం మిల్లర్లకు చేరిన వారం రోజుల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేసామని వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు చెప్పారు. ఇంకా గ్రామాల్లో ధాన్యం ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని ఇంటింటి కొళాయి పనులు పూర్తి చేయాలని. ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో కళ్యాణికి ఎంపీపీ దంపతులు, పలాస పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, జెసిఎస్ మండల కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, జెడ్పీటీసీ చీర అప్పలనాయుడు, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, పలాస పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీలు అంబళ్ల లక్ష్మి, తోట తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మినీ ఐటీడీఏను ఏర్పాటు చేయాలి

- పార్వతీపురం ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ కు ఆదివాసీ గిరిజన సంఘం నేతల వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం జిల్లాకు మినీ ఐటీడీఏ ను మంజూరు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్ కు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు జె.గౌరీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఎస్.కోట మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ గిరిశిఖర చిట్టంపాడు గ్రామంలో పార్వతీ పురం మన్యం జిల్లా ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ విష్ణు చరణ్ స్థానిక అధికారులతో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నేత గౌరీష్ మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లా ఉన్నప్పుడు ఐటీడీఏ ద్వారా గిరిజన గ్రామాలకు కొన్ని నిధులు వచ్చేవని, ఆ నిధులతో కొంత అభివృద్ధి చేసుకునే వాళ్ళం. ప్రస్తుతం ఆ దిశగా నిధులు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఇక ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో 300 మంది గిరిజనులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు అందుకు నేందుకు అర్హులుగా ఉన్నారని, వారికి పట్టాలు మం జూరు చేయాలని, ఈ ప్రాంతంలో పండే అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు జీసీసీ సంస్థను ఏర్పాటు చేయాలని, ఇక్కడ జీడీ తోటలు అధికంగా ఉన్నందున ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతం గిరిజనులు ఎవరికైనా అనారోగ్యం వచ్చి కేజీహెచ్ కు చికిత్స కోసం వెళ్తే ట్రైబల్ సెల్ ద్వారా మందులు కొనుగోలు చేసి అందించాలని, గిరిజన గ్రామాలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసి భవనాలు కట్టాలి, గర్భిణులకు హాస్టల్ సౌకర్యం, గిరిజన యువతకు ఉపాధి కల్పన కోసం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్ కు వినతిపత్రం సమర్పించామని వెల్లడించారు.

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 3వ డివిజన్ ఖాదర్ నగర్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల వివరాలను వెల్లడించారు. లబ్దిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. స్థానిక సమస్యలపై ఆరా తీసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అక్కడున్న సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ వేముల రాంప్రసాద్, మెండారమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల తీరు ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రన్నారు. అందులో భాగంగా తమ డివిజన్లో ఇంటింటికి వెళ్తుంటే ప్రజల స్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా పలువురు తమ అభిమానాన్ని చాటుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తుంటే స్థానికంగా కోలగట్ల వీరభద్ర స్వామి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. దీంతో ప్రజలకు మంచి పాలన చేరువైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

స్ఫూర్తి సేవా సదన్ శ్రీకాకుళం మన్యం జిల్లాల సమన్వయకర్త ఎం. భీష్మా

విశాలాంధ్ర - పార్వతీపురం : సమాజంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉండటమే మెరుగైన సమాజం ఏర్పాటుకు ఆరోగ్యకరమైన వాతావరణం మన ప్రాంతాల్లో ఏర్పడుతుందని మన పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటూ వ్యక్తిగతంగా పరిశుభ్రతను పాటించాలని శ్రీకాకుళం పార్వతీపురం మన్యం జిల్లాల స్ఫూర్తి సేవాసదన్ సమన్వయకర్త ఎం భీష్మరావు అన్నారు పార్వతీపురం జిల్లాలో పర్యటించిన ఆయన పార్వతిపురం మండలం పుట్టూరులో గ్రామ స్తులతో వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక సభ్యులతో కలిసి 25 రకాల కూరగాయల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సభ్యులు ఎం.జయరాజు, ఆరోగ్య అవగాహన కల్పించేందుకు డాక్టర్ జగదీష్, బ్రదర్ శామ్సన్ లూకా స్థానికులు పాల్గొన్నారు.ం

క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికే ఆడుదాం ఆంధ్రా

జేసీ గోవిందరావు

విశాలాంధ్ర - పార్వతీపురం : క్రీడాకారులలోని క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఆడుదాం ఆంధ్రా అని అన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొని, గెలుపొంది, జిల్లా స్థాయికి వచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్నాయి, వాటిలో కూడా గెలవాలని ఆకాంక్షి%శీ%చారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ఉండాలని అదే మన భవిష్యత్ ని నిర్దేశిస్తుందన్నారు. విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు జరుగుతాయని, జిల్లాలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొని, గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎటువంటి వివక్షత లేకుండా పారదర్శకంగా పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడల్లో తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనన్నారు.

జిల్లా ప్రాధికారిక సంస్థ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు నెలలుగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఈ పోటీలు జరుగుతున్నాయని అన్నారు. అందులో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో జరిగే ఆడుదాం ఆంధ్రా పోటీలలో పాల్గొనే అవకాశం కలిగిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథరావు మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక స్థైర్యం, ఫిజికల్ ఫిట్నెస్ కలుగుతాయన్నారు. క్రీడల వల్ల ఆరోగ్య సమస్యలు రావని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పిఆర్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ మురళి మాట్లాడుతూ క్రీడాకారులు మూడు స్థాయిలలో గెలుపొంది జిల్లా స్థాయికి వచ్చారని, కష్టానికి ఫలితం రావాలంటే రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొని గెలవాలన్నారు. అనంతరం బాణాసంచాతో క్రీడలను ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ క్రీడాకారులతో కలిసి వాలీబాల్,కబడ్డీ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మునిసిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా విద్యాశాఖాధికారి ఎం. ప్రేమ్ కుమార్, పిఆర్ అధ్యక్షులు పి. రామకృష్ణ, ఎస్.జీ.ఎఫ్ సెక్రటరీ డిటి గాంధీ, కోఆర్డినేటర్ గోవిందరావు, నాలుగు నియోజకవర్గాల క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డులను ప్రజలందరికీ తక్షణమే పంపిణీ చేయండి : బీజేపీ డిమాండ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ నాయకులు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కార్డులను ప్రజలందరికీ తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమం ది సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల మన రాష్ట్రానికి పంపించిన ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పి ఎం జె ఎ వై)పథకం అయిన 5 లక్షల రూపాయల విలువచేసే ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భద్రత కార్డును అర్హులైన విజయనగరం పట్టణ ప్రజలకు పంపిణీ చేయమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సుమారు 3 నెలలు కావస్తున్నా ఇంతవరకు సంబంధిత సచివాలయ సిబ్బంది కానీ, ఆరోగ్య కార్యదర్శులు గాని స్థానిక ప్రజలకు అందించకపోవడం అన్యాయం అన్నారు విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ మాట్లాడుతూ ఏడైతే మన భారత ప్రధానమంత్రి వికసిత భారతమే నా లక్ష్యం అనే ఒక సంకల్పంతో పనిచేస్తున్నారో! ఆ సంకల్పానికి భంగం వాటిల్లే విధంగా జగన్ రెడ్డి వైకాపా ప్రభుత్వ పాలనా వైఖరి కనబడుతుందని తమ బాధను వ్యక్తం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను, కోర్ కమిటీ ప్రత్యేక సభ్యులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇక్కడ ప్రజలకు అందించడంలో రాష్ట్ర వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అవుతుందని ఇది చాలా అన్యాయం, అమానుషం, అక్రమం అని తమ ఆవేదన తెలియజేస్తూ, ప్రభుత్వ అధికారులు సచివాలయాలలో కేంద్రం నుండి ఇప్పటికే వచ్చి ఉన్న ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డులను సచివాలయ సిబ్బంది ద్వారా వీలైనంత త్వరగా విజయనగరం పట్టణం, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలందరికీ ఈ ఆయుష్మాన్ భారత్ కార్డులను తక్షణమే పంపిణీ చేసే విధంగా చూడాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేయడం, అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పసుపు నాటి గిరిబాబు, ఇమంది అమ్మాజీ, గండికోట శాంతి , నీలాపు దేవి, కట్టాశెట్టి బాబు, అప్పారావు దొర, ఖజ్జా శ్రీను, గ్రంధి కృష్ణమూర్తి, కంది సీతారాం, ఇజ్జి గోపాలకృష్ణ, కొండల శ్రీనివాస్, గొలగాన రమేష్,సోము మహేష్, కుప్పిలి మోహన్ ఆచారి, రిక్కా పైడిరాజు, జమ్ము రాంబాబు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం బీసీల వెన్ను విరుస్తుంది : కర్రోతు బంగారాజు

విశాలాంధ్ర - భోగాపురం : టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం పోలిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని, టిడిపి పరిపాలనలో బీసీలకు ఇచ్చిన ప్రాముఖ్యత వైసిపి పరిపాలనలో లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ ను 10శాతం తగ్గించారని అన్నారు. బీసి కులాలకు ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు నిధులు, విధులు లేవన్నారు. జీఓ 217తో మత్స్యకారుల వెన్ను విరిచారు. ఈ జీ.ఓతో మత్స్యకారులు స్థానిక నీటివనరులు, చెరువుల్లో చేపలు పట్టుకునే అవకాశం లేకుండా చేశారని అన్నారు. బీసీలకు చెందిన 8వేల ఎకరాల ఎస్సైన్డ్ భూములు లాక్కొన్నారు.బీసి సోదరుల తరఫున పోరాడుతున్న అనేకమంది బీసినాయకులపై తప్పుడు కేసులు బనాయించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలు బ్యాక్ బోన్ అంటూనే వారి వెన్నువిరిచే కార్యక్రమాలు అమలుచేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్ని సన్యాసినాయుడు,రాష్ట్ర కొప్పల వెలమ కన్వీనర్ అల్లు విజయ్ కుమార్ ,తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పాగిరి పైడ్రాజు,పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామి రెడ్డి ,క్లస్టర్ ఇంచార్జి దారిని అప్పలస్వామి గారు, ఎంపిటిసిలు సిద్దాబు వెంకటసత్యం కార్యకర్తలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలలో సత్తా చాటిన పాచిపెంట బాలికలు

విశాలాంధ్ర - పాచిపెంట : ఆడుదాం ఆంధ్ర బాలికల క్రికెట్ పోటీల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్లు ఎంపీడీవో లక్ష్మీ కాంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన బాలికలను ఎంపీడీవో అభినందించారు. మారుమూల గ్రామమైన పాచి పెంట మండలం నుండి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని ఆయన అన్నారు రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొని బాలికలకు అభినందనలు తెలిపారు.

తాత్కాలిక పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - పార్వతీపురం : సాధారణ ఎన్నికల నిర్వహణకు గాను తాత్కాలిక పోస్టులు భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 7 డాటా ఎంట్రీ ఆపరేటరు పోస్టులకు, 7 ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు జెట్ సోర్సింగ్ ప్రాతిపదికపై ఎనిమిది నెలల కాలానికి పనిచేయుటకు ఆర్హత గల అభ్యర్థుల ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటరుకు డిగ్రీ మరియు కంప్యూటరు నాలెడ్జ్ కలిగి ఉండాలని, ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు పదవ తరగతి లేదా తత్సమాన విద్యార్హత కలిగిఉండాలని తెలిపారు. ధరఖాస్తు ఫారాలను %http://parvathipurammanyam.ap.gov.in% వెబ్సైట్ నుండి పొందవచ్చునని, పూర్తి చేసిన ధరఖాస్తులను తేది.08.02.2024 సాయంత్రం 5.00 గంటలలోపు పరిపాలనాధికారి, జిల్లా కలెక్టరు కార్యాలయం, పార్వతీపురం మన్యం వారికి నేరుగా అందజేయవచ్చని లేదా రిజిస్టరు పోస్టులో పంపించవలెనని తెలిపారు. తప్పుడు సమాచారం అందజేసిన, సిఫార్సులు చేసిన ధరఖాస్తులు తిరస్కరించబడునని తెలిపారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శాంభవి లేఅవుట్ ప్రాంగణంలో వైయస్సార్ ఆసరా నిధులు విడుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మండలం లోని 1050 స్వయం సహాయక గ్రూపులు ఉన్నాయని వీటి కొరకు నాలుగో విడత ఆసరా ఏడు కోట్ల 50 లక్షల రూపాయలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిందని నేరుగా అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగింది అన్నారు. కరోనా వంటి సమయంలో రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా కరోనా బారి నుండి ఆదుకొని ముఖ్యమంత్రి తమ వంతు కృషిచేసి విశేష సేవలు అందించారని అన్నారు రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న ధైర్యంగా నిలబడి ప్రజలకు మనోధైర్యం చెప్పి కరోనా భాగం నుండి కాపాడడానికి ఎనలేని కృషి చేశారు అన్నారు ఇలాంటి ముఖ్యమంత్రి ఇప్పుడే దొరకరని మళ్ళీ ముందుకు రాబోయే 2024 ఎన్నికల్లో మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు తూర్పాటి వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, యామి మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవి, జేసీఎస్ మండల ఇన్చార్జి ఎర్ల కిషోర్, రాష్ట్ర హిస్టరీ %ం% అకాడమీ డైరెక్టర్ గుమ్మడి స్వాతి రత్నం జే సి ఎస్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ మదీనా సాహెబ్ వైస్ ఎంపీపీ ఆనాల శ్యామల, మండల యువజన అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, ఏఎంసీ డైరెక్టర్ కొట్యాడ శ్రీను, సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : గ్రామాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ పథకం అమలు ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి, ఎస్.కోట వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు స్పష్టం చేశారు. ఎస్.కోట మండలం ముషిడిపల్లి గ్రామంలో సుమారు రూ.10.70 లక్షల నిధులతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి మంచినీటి కుళాయి కల్పన కార్యక్రమానికి జెడ్పీటీసీ వెంకటలక్ష్మితో కలిసి బుధవారం శంకుస్థాపన పూజలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎం.పి.పి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారన్నారు. అదే విధంగా త్రాగునీటి అవసరాన్ని గుర్తించి జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయి పథకాన్ని ప్రవేశపెట్టి, రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచి నీటి కుళాయిల పనులు మండలంలో ముమ్మరంగా జరుగుతున్నాయని వైస్ ఎంపీపీ సుధారాజు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఎన్.వెంకటలక్ష్మి, ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సంతోషికుమారి, స్థానిక మాజీ సర్పంచులు సొలుబొంగు కనకం, ముత్యాల సన్యాసిరాజు, స్థానిక నాయకులు గరబంది రాంబాబు, బుడియ్య, వర్ది మహేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో జనసేన , తెలుగు దేశం సమన్వయంతో పనిచేద్దాం

తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి వీరేష్ దేవ్

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ,జనసేన సమన్వయం తో పనిచేస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషి చేద్దామని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ జనసేన నాయకులకు సూచించారు. బుధవారం కురుపాం కోటలో వీరేష్ చంద్ర దేవ్ నియోజకవర్గంలోని 5 మండలాల జనసేన ఇంచార్జిలు, నాయకులు తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన అందరిని పరిచయం చేసుకుని ఇరుపార్టీ లో కేడర్ లో మరింత ఉత్సాహాన్ని నింపే కార్యక్రమాలు నిర్వహించేందుకు సలహాలు సూచనలు, చేయాలని కోరారు.ఇప్పటికే గ్రామ స్థాయిలో వైసీపీ పై ఉన్న వ్యతిరేకతను సద్వినియోగం చేసుకుని, సమస్యలపై పోరాడాలని, దీర్ఘకాలిక సమస్యలు ఎత్తి చూపాలని, సూచించారు. కలిసి కట్టుగా కార్యక్రమాలు రూపకల్పన చేయాలని కోరారు.మాజీ ఎంపీపీ వైరిచర్ల ప్రదీప్ దేవ్,జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కండ్రకు మల్లేశ్వరరావు, నేరేడు బిల్లి వంశీ పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లాపార్వతీపురం మక్కువ మండలంలో రానున్న నెల రోజులలో సాలూరు నియోజకవర్గ జనసేన పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరగబోతున్నాయని జనసేన పార్టీ సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీకి చాలామంది ఆకర్షితులై ఉన్నారని ఉన్నారని త్వరలోనే పార్టీలో చేరుతారని స్పష్టం చేశారు మరియు ముఖ్యంగా పొత్తులో భాగంగా సాలూరు ఎమ్మెల్యే టికెట్ జనసేనకు కేటాయిస్తే జనసేన తరఫున పోటీ చేసేందుకు ముగ్గురు అభ్యర్థులు వారిని సంప్రదించినట్టు రిషి వర్ధన్ తెలిపారు వారిలో ఇద్దరు రిటైర్డ్ ఎంప్లాయిస్ కాగా ఒకరు మక్కువ మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అని తెలిపారు వారి యొక్క వివరములు జిల్లా నాయకులకు మరియు పార్టీ కార్యాలయం కి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

క్రమ శిక్షణతో చక్కని జీవితం

విశాలాంధ్ర - జలుమూరు : క్రమ శిక్షణతో చక్కని జీవితం పొందవచ్చని జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత అధికారి ఎంఎన్ రాణి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ బాలికలకు బాల్య వివాహాలు మీద, బాలికలకు సంబంధించిన చట్టాలు గూర్చి అవగాహన కల్పించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారత అధికారి ఎంఎన్ రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలను, ఆరోగ్య పరంగా వచ్చే సమస్యలను వివరించారు. చదువుకునే వయస్సులో విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని, జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ. సత్యనారాయణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మీద, చెడు స్పర్శ, మంచి స్పర్శ గూర్చి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ జె.రామారావు మాట్లాడుతూ బాలికలు అందరూ చదువుకొని తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, జిల్లా బాలల సంరక్షణ విభాగం సంరక్షణ అధికారులు పి.శ్రీధర్, ఎన్. ప్రసాదరావు, ఎంఎ నాయుడు, సోషల్ వర్కర్ ఎస్. దేవి, కౌన్సిలర్ జి.శవతిసాయిడు, అవుట్ రీచ్ వర్కర్లు ఆర్. హరికృష్ణ, బి.అనిల్ పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీ కొట్టిన లారీ

రెండు ఎద్దులు మృతి, రైతుకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామి నుండి భీమ సింగ్ వెళ్లే రహదారిలో భీమ సింగి జంక్షన్ వద్ద బుధవారం ఉదయం చెరుకులోడుతో వెళ్తున్న ఎద్దుల బండిని వెనకనుండి ఓ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందగా, చెరుకును తీసుకు వెళుతున్న రైతు గూనూరు ప్రసాద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన సమాచారం తెలిసిన వెంటనే స్థానికులు అక్కడికి తరలివచ్చారు. గాయాలతో ఉన్న ప్రసాదును వెంటనే విజయనగరం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ప్రసాద్ కుటుంబ సభ్యులు చిన్న ఫిర్యాదు మేరకు జామి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలమాంబ అమ్మవారి హుండీల ఆదాయం రూ.25.59,843

విశాలాంధ్ర - మక్కువ : మన్యంజిల్లా మక్కువ మండలం శంబర గ్రామములో వేంచేసియున్న ప్రముఖ ఐలబెల్లు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి చదురుగుడి మరియు వనం గుడి ఆలయ హుండీలను తే 31-1-2024 ది బుధవారం లెక్కించడం ఉదయం తెరిచి లెక్కించడమైనది. చదురుగుడి హుండీలు తెరిచి లెక్కించగా 25 లక్షల 59 వేల 843 వందల రూపాయలు ఆదాయం వచ్చినది. రెండవ మంగళవారం రోజులకు వచ్చిన ఆదాయం. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీదారు జిల్లా దేవాదాయ అధికారిచివివి ప్రసాద్ రావు . శ్రీమతి %ం%. రాజకుమారి పర్యవేక్షణలో జరిగినది. ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ సూర్యనారాయణ మక్కువ తాసిల్దార్ సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది బోర్డ్ మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, ఎంపీటీసీ తెర్ల పోలినాయుడు ఉత్సవ అధికారి, బ్యాంక్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలింపు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో దీసెర్ల ఇసుక రీచ్ వద్ద పరిమితులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి కి శ్రీకృం రీచ్ వద్దకు వెళ్లే మూడు ట్రాక్టర్లను బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్ కి మూడు ట్రాక్టర్లు తరలించారు ఎస్ఐ నరసింహమూర్తి ట్రాక్టర్ సీజ్ చేశారు వివరాలు ప్రకారం పుట్టూరు గ్రామం చెందిన ఒక వాహనము గంగాపురం చెందిన రెండు ట్రాక్టర్లను సీజ్ చేసామన్నారు పరిమితి లేకుండా ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తామని మక్కువ ఎస్ఐ నరసింహమూర్తి హెచ్చరించారు.

41మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

విశాలాంధ్ర - వేపాడ :-మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 41మంది విద్యార్థులకు సత్య సాయి ట్రస్ట్ సభ్యులు స్టడీ మెటీరియల్ ను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.వి రాజు తెలిపారు.సత్య సాయి ట్రస్టు తరపున కుమార్ స్వామి నిర్దేశంలో శృంగవరపుకోట ఇంచార్జ్ ఎల్. వి.ఎస్ నాయుడు,మరియు రామ్మూర్తి,పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు వి. జగన్నాథం,మరియు ఇతర ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 10వ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా విద్యార్థులు తరపున ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు.

చిట్టంపాడు గిరిజన గ్రామాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్

గిరిజనుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసిన పీఓ విష్ణు చరణ్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని మూల బొడ్డవర పంచాయితీ గిరిశిఖర గ్రామం చిట్టంపాడు లో పార్వతీపురం ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్ బుధవారం సందర్శించారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. పీఎం జన్మన్ కార్యక్రమం క్రింద సుమారు రూ.11 కోట్ల అంచనా వ్యయంతో 10.4 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి ప్రతిపాదన చేసినట్లు పీఓ తెలిపారు. విశాఖ కెజిహెచ్ లో ఉన్న ఎస్.టి సెల్ నుంచి తమకు పెద్దగా సహకారం ఉండటం లేదని, తమ జిల్లా నుంచి వైద్యం కోసం వెళ్లిన గిరిజనులకు వైద్య సహాయం అందటం లేదని గిరిజనులు వాపోయారు. దీనిపై పీఓ. స్పందిస్తూ, ఇకనుంచి విజయనగరం జిల్లా గిరిజనులకు కూడా కెజిహెచ్ ఎస్టి సెల్ నుంచి తగిన సహకారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. తాము సాగుచేసుకుంటున్న భూములకు పోడు పట్టాలను ఇప్పించాలని, ఆర్ వర్గీసు నియమించాలని, మినీ అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని, తమ ప్రాంతంలో జీడి పంట ఎక్కువగా సాగు అవుతుందంతో, జీడి ప్రాసెసింగ్ యూనిట్ను ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరారు. వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పీఓ విష్ణుచరణ్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి టి.చంద్రశేఖర్, ఐటిడిఏ డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ శివకుమార్, ఎంపిడిఓ శేషుబాబు, రెవెన్యూ సిబ్బంది, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు నేరేడు గోవిందరావు, అప్పలరాజు దొర తదితర గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.